ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు సిక్కింలో పర్యటించనున్నారు. భారత్-చైనా సరిహద్దులో దేశ రక్షణకై విధులు నిర్వహిస్తున్న సైనికులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటారు.
2. రైల్వే కార్యకలాపాల పర్యవేక్షణ, ప్రయాణికుల నిర్వహణ, రద్దీ నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
3. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.
4. పండుగల సీజన్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆహార భద్రతా తనిఖీల్లో ఇప్పటివరకు సుమారు 3 వేల 280 టన్నుల నిషేధిత, నాణ్యతా ప్రమాణాలు లేని ఆహార పదార్థాలను భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ – FSSAI స్వాధీనం చేసుకుంది.

.....

RAJNATH SINGH- SIKKIM

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు సిక్కింలో పర్యటించనున్నారు. భారత్-చైనా సరిహద్దులో దేశ రక్షణకై విధులు నిర్వహిస్తున్న సైనికులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా నాథులా సమీపంలోని షెరథాంగ్ యుద్ధ స్మారకాన్ని సందర్శించి, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులకు నివాళులర్పిస్తారు.

ఈ యుద్ధ స్మారకాన్ని వాటర్‌షెడ్ మార్టియర్స్ మెమోరియల్ అని కూడా పిలుస్తారు. సముద్ర మట్టానికి 13 వేల అడుగులకు పైగా ఎత్తులో, నాథులా పాస్ సమీపంలో ఈ స్మారకం ఉంది. 1967లో నాథులా, చోలా ప్రాంతాల్లో చైనా సైనికులతో జరిగిన ఘర్షణల్లో ప్రాణాలర్పించిన భారత సైనికుల స్మారకార్థం దీనిని నిర్మించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ సైనికులతో సమావేశమై వారితో సంభాషిస్తారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ఆర్మీ అధికారులు, సిక్కిం ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొంటారు.

....NSD

REV EVE VAISHNAW-RAILWAYS PREPAREDNESS

పండుగల సీజన్ నేపథ్యంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ న్యూఢిల్లీలోని రైల్ భవన్‌లో ఏర్పాటు చేసిన వార్ రూమ్ పనితీరును సమీక్షించారు. రైల్వే స్టేషన్లలోని ప్లాట్‌ఫారాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్టేషన్ పరిసర ప్రాంతాలను వార్ రూమ్ ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. రైల్వే కార్యకలాపాల పర్యవేక్షణ, ప్రయాణికుల నిర్వహణ, రద్దీ నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. దీపావళి, ఛఠ్ పూజ పండుగల సందర్భంగా ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు భారతీయ రైల్వే ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని చెప్పారు. న్యూఢిల్లీ, ఆనంద్ విహార్ టెర్మినల్ సహా సుమారు 20 రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం ప్రత్యేక నిరీక్షణ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గత ఏడాది సుమారు 12 వేల ప్రత్యేక రైళ్లను నడపగా, ఈ ఏడాది పండుగల సందర్భంగా అదనంగా 18 వేలకు పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రయాణికుల రాకపోకలు సజావుగా సాగేందుకు స్టేషన్లలో ప్రత్యేక టికెట్ కౌంటర్లు, అదనపు స్కానింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భద్రత, నిఘాను మరింత పటిష్టం చేసేందుకు అదనంగా 700 ఏఐ కెమెరాలను కూడా ఏర్పాటు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

....NSD

DIWALI-PREZ-PM

దీపాల పండుగ దీపావళిని దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది కూడా సాయుధ దళాల జవాన్లతో కలిసి దీపావళి జరుపుకుంటానని ప్రధానమంత్రి తెలియజేశారు. దీపావళి వెలుగులు దేశమంతటా ప్రకాశించాలని, చీకటిపై వెలుగు విజయానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మోదీ పేర్కొన్నారు. ప్రజలందరికీ శాంతి, సంతోషం, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.

Byte

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ, విదేశాల్లోని భారతీయులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, బాధల నుంచి విముక్తి పొంది ఆనందమయ జీవితం ప్రారంభించడానికి దీపావళి ఒక గొప్ప సందర్భమని అని రాష్ట్రపతి చెప్పారు . పర్యావరణ పరిరక్షణ, సామాజిక సామరస్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు.

....NSD

WORLD LEADERS- DIWALI WISHES

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ సందర్భంగా ప్రపంచ దేశాల నేతలు, వివిధ దేశాల దౌత్యవేత్తలు భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. యూఏఈ ఉపాధ్యక్షుడు, దుబాయ్ పాలకుడు షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ,.. ఈ పండుగ ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించారు. భారత్‌లోని యూరోపియన్

యూనియన్ రాయబారి జీన్ ఎరిక్ పాకెట్ తన తొలి దీపావళి అనుభవాలను గుర్తుచేసుకున్నారు.

....NSD

AYODHAYA-DEEPOTSAV

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో పదో దీపోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. 2017లో యోగి ఆదిత్యనాథ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి ఏటా చిన్న దీపావళి సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది పవిత్ర సరయూ నది తీరంలోని 56 ఘాట్లపై 30 లక్షలకు పైగా మట్టి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో పాటు దేశ, విదేశాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ... అయోధ్య ఆధ్యాత్మిక వారసత్వంతో పాటు ఆధునిక అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. దైవిక వారసత్వాన్ని కాపాడుకుంటూనే అయోధ్య గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సరయూ నదికి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., శ్రీరాముడు భారతదేశ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. అందుకే పవిత్రమైన ఏడు నగరాలైన సప్తపురుల్లో అయోధ్యకు విశిష్ట స్థానం ఉందని శాస్త్రాలు పేర్కొన్నాయని తెలిపారు. రామ్‌కీ పైడీ వద్ద అద్భుతమైన లేజర్ షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామ జన్మభూమి ఆలయ ప్రాంగణాన్ని కూడా లక్ష మట్టి దీపాలతో అలంకరించారు. అంతకుముందు రామ్‌కథా పార్క్‌లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడి ప్రతిరూపాలకు పట్టాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

....NSD

FSSAI-RAIDS

పండుగల సీజన్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆహార భద్రతా తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి ఇప్పటివరకు సుమారు 3 వేల 280 టన్నుల నిషేధిత, నాణ్యతా ప్రమాణాలు లేని ఆహార పదార్థాలను భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ – FSSAI స్వాధీనం చేసుకుంది. స్వాధీనం చేసుకున్న వాటిలో పనీర్, నెయ్యి, పాలు, స్వీట్లు ఉన్నాయి. వీటి విలువ సుమారు 82 కోట్ల రూపాయలుగా ఉంటుందని అంచనా వేశారు. ఈ తనిఖీల్లో భాగంగా దేశవ్యాప్తంగా 56 వేల 400కు పైగా ఆహార విక్రయ కేంద్రాలను పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన 52 సంస్థల లైసెన్సులను రద్దు చేయగా, 1,100కు పైగా లైసెన్సులను సస్పెండ్ చేశారు. మరో 300కు పైగా ఆహార విక్రయ కేంద్రాలను మూసివేశారు.ఆహార కల్తీని అరికట్టి, వినియోగదారుల భద్రతను కాపాడే చర్యల్లో భాగంగా ఆహార వ్యాపార నిర్వాహకులకు 10 వేలకు పైగా నోటీసులు జారీ చేసినట్లు FSSAI వెల్లడించింది.

....NSD

IITF 2026

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ నెల 13వ తేదీన 45వ ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ ప్రారంభం కానుంది. 14వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగనుంది. ఈ ఏడాది వికాస్ భౌర్ విరాసత్ అనే ఇతివృత్తంతో ఈ వాణిజ్య ప్రదర్శన నిర్వహిస్తారు. ఈ ప్రదర్శనలో బీహార్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ భాగస్వామ్య రాష్ట్రాలుగా, అస్సాం, ఢిల్లీ, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ ప్రత్యేక రాష్ట్రాలుగా పాల్గొంటున్నాయి. దేశవ్యాప్తంగా 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు 55 కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు, బ్యాంకులు ఈ ప్రదర్శనలో పాల్గొంటాయి. అంతర్జాతీయంగా 12 దేశాలు ప్రత్యేక పెవిలియన్లను ఏర్పాటు చేయనున్నాయి. భారత్‌తో పాటు విదేశాలకు చెందిన 3 వేల 500 మందికి పైగా ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులు,

సేవలను ప్రదర్శించనున్నారు. మొదటి ఐదు రోజులు వ్యాపార సందర్శకులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తారు. ఈ నెల 19 నుంచి సాధారణ ప్రజలకు అనుమతిస్తారు.

....NSD

MEA- FACT CHECK

అమెరికాలోని వాషింగ్టన్‌లో భారత రాయబార కార్యాలయం లాబీయింగ్ సంస్థలను నియమించుకుందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని భారత విదేశాంగ శాఖ ఖండించింది. ఈ ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని విదేశాంగ శాఖ ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది.అమెరికాలో రాయబార కార్యాలయాలు, ఇతర సంస్థలు లాబీయింగ్ సంస్థలను నియమించుకోవడం సాధారణ ప్రక్రియ అని తెలిపింది. వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం 1948 నుంచే ఇటువంటి సంస్థల సేవలను వినియోగించుకుంటోందని, ఇందుకు సంబంధించిన వివరాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది.

....NSD

JHARKHAND NCW

జార్ఖండ్‌లోని రాంచీలో గిరిజన సామాజిక కార్యకర్త నిషా భగత్ మృతి ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. నవంబర్ 6న జరిగిన ఈ ఘటనకు సంబంధించి.., ఆన్‌లైన్ వేధింపులు, స్థానిక అధికార యంత్రాంగం, పోలీసుల తీరుపై ఆమె ఫేస్‌బుక్ లైవ్‌లో ఆవేదన వ్యక్తం చేసినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా, సకాలంలో దర్యాప్తు జరపాలని కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ అధికారులను ఆదేశించారు. పోలీసుల చర్యలను సమీక్షించడంతో పాటు, డిజిటల్ ఆధారాలను భద్రపరచాలని సూచించారు. పోలీసుల నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి సహాయం అందించాలని ఆదేశించారు. ఈ మేరకు ఏడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను కోరారు.

....NSD

EVE IMD WEATHER

కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రానున్న రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, లక్షద్వీప్‌లో ఈదురుగాలులు , ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు, ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం తీవ్రంగా కొనసాగుతుంది. నిన్న సాయంత్రం ఏడు గంటల సమయానికి వాయు నాణ్యత సూచి 369 గా నమోదయిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది.

....NSD

TRIPTI MP-I 08.11.2026

RAJNATH SINGH- SIKKIM

Defence Minister Rajnath Singh will visit Sikkim this morning to celebrate Diwali with the troops deployed along the Indo-China border. The Defence Minister will visit Sherathang War Memorial near Nathula to pay homage to the brave soldiers who laid down their lives for the nation. Mr Singh will also interact with the defence personnel deployed in the area. More from our Correspondent:**(V/C- MANAS)**

"*In a short while from now, Raksha Mantri Rajnath Singh will arrive at Sherathang War Memorial which is also known as the Watershed Martyr's Memorial. Sherathang War Memorial is located at the altitude of over 13 thousand feet near the Nathula Pass. It was built to honour the brave Indian Army martyrs and heroes of the 1967 Nathula and Cho La clashes against the Chinese force. Raksha Mantri will also interact with the soldiers. Senior army officers and Sikkim government officials will accompany the Union Minister during this visit."*

MANAS PRATIM SARMA,NATHULA/ 0507

SANJIO EP-I 07-11-2026

EVE IMD WEATHER

The India Meteorological Department (IMD) has forecast heavy

rainfall over Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal tomorrow. The Met Department has also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Andhra Pradesh and Lakshadweep during the next two days. IMD said that strong surface winds will continue over Andhra Pradesh during the next two days. Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in the very poor category. According to the Central Pollution Control Board, Delhi's Air Quality Index was recorded at 369 as of 7 PM today. The Weather Agency predicted shallow to moderate fog at most places of Delhi in the morning hours tomorrow. According to the IMD, the maximum temperature in the National Capital will be around 28 to 30 degrees Celsius while the minimum temperature will hover around 14 to 16 degrees Celsius tomorrow.

<><>SAMARTH/

SANJIO EP-II 07.11.26

WORLD LEADERS- DIWALI WISHES

The festival of lights, Diwali, will be celebrated tomorrow, marking the triumph of good over evil. Ahead of the celebrations, wishes have begun pouring in from world leaders and diplomats across the globe, including those serving in India. UAE Vice President and Ruler of Dubai, Sheikh Mohammed bin Rashid Al Maktoum, extended his Diwali greetings to people celebrating the festival in the United Arab Emirates and around the world. In a post on X, he wished that the festival of lights would bring peace, hope and goodness, while filling people's lives with safety, happiness and prosperity. European Union Ambassador to India, Jean-Eric Paquet, recalled his first Diwali experience in the country. Sharing his thoughts on X, he described it as a beautiful experience, with lights illuminating every corner. The Embassy of the Republic of Korea in India organised a special diya-decoration workshop to mark the festivities. Norwegian Ambassador to India, May-Elin Stener, shared a video on X extending her Diwali wishes. She noted that although the celebrations were being held within the Embassy premises, the festive greetings and spirit extended far beyond its walls. Germany's Ambassador to India and Bhutan also conveyed his wishes on the occasion. Denmark's Ambassador to India, Rasmus Abildgaard Kristensen, highlighted the significance of the festival, saying that even the smallest light can make a big difference. The Embassy of Japan in India also joined the celebrations by hosting a festive lunch. Earlier, US President Donald Trump took part in a ceremonial diya-lighting event at the White House to mark Diwali. The celebration brought together prominent members of the Indian-American community. India's Ambassador to the United States, Vinay Kwatra, was also present at the ceremony held in the Oval Office. In another significant development, governors of five US states celebrated Diwali at official venues for the first time. The celebrations, held in Idaho, Nebraska, Montana, North Dakota and Washington states.

<><><>

SANJIO:MS EP-I 07.11.2026

AYODHAYA-DEEPOTSAV

Vice President C.P. Radhakrishnan today attended the grand tenth Deepotsav celebrations in Ayodhya. The annual event has been organised every year on the occasion of Chhoti Diwali since Yogi Adityanath became the Chief Minister of Uttar Pradesh in 2017. During this year's celebrations, more than 30 Lakh earthen lamps illuminated on the 56 ghats of the sacred Saryu River. Governor Anandiben Patel, Chief Minister Yogi Adityanath and thousands of devotees from India and abroad were present on the occasion. More from our correspondent.

(V/C-SUSHIL TIWARI)

Appreciating Ayodhya's spiritual heritage and modern development, the Vice President said that the holy city is rapidly transforming into a grand spiritual destination while preserving its divine legacy. Chief Minister Yogi Adityanath performed the Saryu Aarti and while addressing the gathering, he said that Lord Shri Ram represents India's self-respect and that is why Ayodhya has been recognised in the scriptures as the foremost among the seven sacred cities, known as Sapta Puri.

A spectacular laser show, along with live cultural performances, was organised at Ram Ki Paidi. The Shri Ram Janmabhoomi Temple complex was also illuminated with one lakh earthen lamps. Earlier, at Ram Katha Park, Vice President C.P. Radhakrishnan, Governor Anandiben Patel and Chief Minister Yogi Adityanath performed the symbolic coronation and offered prayers to the representations of Lord Ram, Goddess Sita and Lakshman. They also ceremonially pulled the chariot of Lord Ram. Sushil Chandra Tiwari, Akashvani News, Lucknow.

<><><>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/2013

VIKAS/IANS/CB/2010

SANJIO EP-1 07/11/2026

REV EVE VAISHNAW-RAILWAYS PREPAREDNESS

Union Minister for Railways Ashwini Vaishnaw today reviewed the functioning of War Room at Rail Bhawan in New Delhi amid the ongoing festive season.The War Room provides live visual feeds from railway stations, covering critical areas such as platforms, foot-over bridges and station surroundings.**The integrated use of technology and operational data reinforces Indian Railways' focus on proactive management, passenger safety and efficient service delivery**. More from our correspondent.

(Voicecast- Anand Kumar)

During the review meeting, Union Minister Ashwini Vaishnaw highlighted the role of technology in strengthening real-time monitoring, operational efficiency and passenger management. Talking to media, Mr Vaishnaw said that Indian Railways has significantly strengthened its festive-season arrangements through improved crowd management, special

train services and dedicated passenger holding areas at around 20 stations including New Delhi and Anand Vihar Terminal.He informed that over 18 thousand special trains are being operated during the festivals of Diwali and Chhath Puja compared to around 12 thousand last year.

(Byte- Ashwini Vaishnaw)

The arrangements at Stations also include dedicated ticket counters and multiple scanning facilities to ensure smooth passenger movement. Besides 700 AI cameras have also been installed to strengthen surveillance and security at stations. Anand Kumar for Akashvani News Delhi

Union Minister for Railways Ashwini Vaishnaw today also visted the Anand Vihar Railway Station to review passenger facilities, security arrangements and preparations for managing the increased rush. During the inspection, he inquired about their feedback regarding the various facilities and services provided by Indian Railways.

<><> Anand/ 2011

SANJIO EP-I 07.11.2026

IITF 2026

The 45th edition of India International Trade Fair (IITF) will be inaugrated on 13th of this month at Bharat Mandapam in New Delhi. The fair will commence on the 14th of this month and run until 27th of this month. This year the theme of the fair is **Vikas aur Virasat.** For this edition of the IITF, Bihar, Maharashtra, Rajasthan, and Uttar Pradesh are the partner states, while Assam, Delhi, Jharkhand, and West Bengal are the focus states. A total of 32 States and Union Territories from across the country will participate in the 14 day-long event. Additionally, 55 central ministries, government departments, public sector undertakings, and banks will also take part. On the international front, representatives from 12 countries including Thailand, Iran, Ghana, Nepal, Afghanistan, the United Arab Emirates, Türkiye, China, Sri Lanka, Bangladesh, and Tunisia-will host their own pavilions. More than 3,500 exhibitors from India and abroad will showcase their products and services.

The first five days of the fair are reserved exclusively for business visitors, while it will open to the general public starting from 19th of this month. Ticket prices for business days will be at 500 rupees and for general days, the ticket price is 100 rupees for adults and 50 rupees for children. For weekends and gazetted holidays, the ticket price is set at 200 rupees for adults and 100 rupees for children. Meanwhile, entry is free for senior citizens and persons with disabilities on regular days. General

visitors can enter the fair through Gate No. 3 and 4 on Bhairon Road and Gate No. 6 and 10 on Mathura Road.

<><>ARZOO/ANAND/2102

TRIPTI:HC MP-I 08.11.2026
JHARKHAND NCW

The National Commission for Women (NCW) has taken suo motu cognisance of media reports regarding the death of tribal social activist Nisha Bhagat in Ranchi, Jharkhand, on November 6. According to reports, during a Facebook Live session, she expressed distress over online harassment and complaints concerning the local administration and police, and spoke about thoughts of ending her life. NCW Chairperson Vijaya Rahatkar has directed a fair and time-bound investigation, a review of the police response and action, and preservation of digital evidence. The Commission has also sought accountability in case of any police negligence, assistance to the bereaved family, and a detailed Action Taken Report (ATR) within seven days.

<><>Mahvish Rahman, RANCHI, MAIL,0505

TRIPTI MP-I 08.11.2026

MEA- FACT CHECK

The Ministry of External Affairs (MEA) has debunked an article circulating on social media regarding the engagement of lobby firms by the Indian Embassy in Washington DC, USA. The Fact Check Unit of the Ministry said that the post is misleading. The Ministry clarified that it is a normal practice in the United States for Embassies and other entities to hire lobby firms. It added that the Indian Embassy in Washington DC has hired such firms since 1948 and the details are available in the public domain. The Ministry said in so far the filing done by Mercury Public Affairs LLC is concerned; it clearly mentions that they only disseminated the post on X. <><><>

ARZOO/ANAND/ 0511

TRIPTI MP I 08.11.2026

FSSAI-RAIDS

The Food Safety and Standards Authority of India has seized nearly 3,280 tonnes of banned and non-compliant food products since 1st September this year during a nationwide festive-season inspection drive. Seized items included paneer, ghee, milk and sweets worth around 82 crore rupees.

Over 56,400 food establishments were covered under the drive. The FSSAI has cancelled 52 licences, suspended over 1100 licences and sealed over 300 establishments for food safety violations. The Authority also issued more than 10,000 improvement notices to food business operators as part of efforts to prevent food adulteration and ensure consumer safety.
<<>> PTI/ 0539

TRIPTI MP I
08.11.2026
DIWALI-PREZ-PM

The festival of light Deepawali is being celebrated with religious fervour and gaiety across the country and abroad.
Prime Minister Narendra Modi will continue his tradition of celebrating Diwali with the brave personnel of the Armed Forces. In a video message shared on social media, the Prime Minister extended his greetings, saying the festival of lights illuminates the nation and reflects the resolve to overcome darkness. He wished everyone happiness, peace and prosperity.President Droupadi Murmu has extended Diwali greetings to Indians at home and abroad. In her message, she said the festival symbolises the victory of virtue over negativity and marks the end of suffering and the beginning of a joyful and prosperous life. The President has also urged people to protect the environment, promote harmony and contribute towards building a Viksit Bharat. She also wished every citizen good health, happiness and prosperity.Diwali, also known as Deepawali, is celebrated by lighting earthen lamps, decorating homes, exchanging sweets and offering prayers to Lord Ganesha and Goddess Mahalakshmi for well-being and prosperity.

<><> CB/ SAMARTH &ANAND/ 0545